2001లో తిరుపతిలో శాస్త్రవేత్త స్వామినాథన్ ప్రసంగం (ఫైల్‌ఫోటో)

'ఏరు'ను తలపిస్తున్న తిరుపతి - రేణిగుంట రహదారి

'మాస్టర్' ప్లాన్ 'చెరువులు'

ప్రజాశక్తి - తిరుపతి సిటి

'వానజల్లు కురిసిందంటే చాలు... తిరుపతి రహదారులు ఏరులను తలపిస్తాయి. 18 మాస్టర్ ప్లాన్‌లను నిర్మించిన కార్పొరేషన్, పాత రహదారులపై నిలిచిపోతున్న మురుగునీటిని తొలగించే ప్రయత్నం మాత్రం చేయలేదు. ఈ కారణంగా పాత రహదారులన్నీ చిన్నపాటి వర్షానికే చెరువులను తలపిస్తాయి. డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉండటం వల్ల చిన్నపాటి వర్షానికి భూగర్భజలం పొంగి ప్రవహిస్తుంది. తిరుచానూరు, లీలామహల్, రేణిగుంట ఆటోనగర్, చేపల మార్కెట్ రహదారులు చిత్తడి చిత్తడిగా నడవడానికి వీల్లేకుండా ఉంటాయి. ఆటోలు, కారులు వెళుతుంటే పాదచారులపై మురుగునీరంతా చిమ్ముతుంది. అంతెందుకు కార్పొరేషన్ కార్యాలయం ఎదుటే రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద రహదారి ఏళ్ల తరబడి నీరు నిలిచిపోతూ కార్పొరేషన్ లీలలకు మచ్చుతునకగా కనిపిస్తుంది.

తిరుమల శ్రీవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు, యాత్రికులు ఎక్కువగా జంక్షన్ ప్రాంతమైన రేణిగుంట రైల్వేస్టేషన్‌కు వస్తుంటారు. అక్కడ నుంచి వివిధ వాహనాల ద్వారా తిరుపతిలోకి ప్రవేశిస్తారు. తిరుపతిలోకి ప్రవేశించే ముందే డ్రైనేజీ నీరు వారికి స్వాగతం పలుకుతుంది. తిరుపతి-రేణిగుంట ప్రదాన మార్గంలోని పూలవానిగుంటకు వెళ్లే సర్కిల్ వద్ద డ్రైనేజీ అస్థవ్యస్తంగా తయారైంది. దీంతో ఆ ప్రాంతంలోని ప్రధాన రహదారి మొత్తం మురికినీటితో నిండిపోతోంది. రోడ్డుపై సుమారు 2 అడుగుల ఎత్తు వరకు మురికినీరు ప్రవహిస్తుండడంతో అటుగా వెళ్లే వాహనదారులకు, పాదాచారులకు అవస్థలు తప్పడం లేదు. పైగా ఆ చుట్టుపక్కల పలు ప్రముఖ కంపెనీల బ్రాంచీలు, వ్యాపార సముదాయాలు, నివాస గృహాలు ఉండడంతో డ్రైనేజీ నీటి ద్వారా వచ్చే దుర్గంధాన్ని భరించలేక ఇబ్బందులు పడుతున్నారు. మరికొంత మంది అనారోగ్యం బారిన పడుతున్నారు. ఇక ఏ చిన్నపాటి చినుకులు పడినా పరిస్తితి ఆధోగతే. రోజు ఆ దారిన వేలాది వాహనాలు, ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. జిల్లాకు అధికార యంత్రాంగం అదే దారిన వెళుతుంటారు. కార్పొరేషన్ అధికారులు ప్రజాప్రతినిధులు నిత్యం ఆదారిలో పయనిస్తుంటారు. కానీ ఎవ్వరు దీన్ని బాగు చేయాలని భావించకపోవడం బాధాకరం. తిరుపతి అభివృద్ధి బాట పట్టాలని నగరంలోని ప్రధాన రహదారులన్ని విస్తరింప చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మన్ననలను పొందేందుకు ప్రయత్నిస్తున్న కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు తిరుపతికి ప్రవేశించే ప్రదాన రహదారిలో మురికినీరు నిల్వ ఉంటున్నా పట్టించుకోకపోవడం శోచనీచయం. స్థానికులు అనేక సార్లు కార్పొరేషన్ అధికారులకు, కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు చెప్పినా, ఆఖరికి స్పందనలో ఫిర్యాదు చేసిన తూతూమంత్రంగా తాత్కాలకంగా చేశామనిపిస్తున్నారు. తిరిగి రెండు రోజులకు యాథప్రకారమే అవుతోంది. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి అక్కడ మురికినీరు వెళ్లేందుకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

ఆకలి లేని దేశాన్ని చూడాలన్నదే ఆకాంక్ష

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఆకలిలేని భారతదేశాన్ని చూడాలన్నదే తన తపనంతా అని హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్ పిలుపునిచ్చారు. గురువారం చెన్నయ్‌లోని తన నివాసంలో స్వామినాథన్ మృతిచెందిన సందర్భంగా 2017లో ఎస్వీ యూనివర్సిటీలో జరిగిన సైన్స్ కాంగ్రెస్‌లో పాల్గొన్న ఆయన ప్రసంగాన్ని 'ప్రజాశక్తి' గుర్తుచేసే ప్రయత్నం చేస్తోంది. అప్పటి ప్రసంగం ఆయన మాటల్లోనే.. ఐటి టెక్నాలజీ పేరుతో పాలకులు పరుగులు తీస్తున్నారు. ఇది సంపాదన తేవొచ్చేమో గాని ఆహారాన్ని తయారు చేయలేదు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ వ్యవసాయరంగంపైనే ఆధారపడి ఉంది. ఇప్పటివరకూ వ్యవసాయరంగంపైనే నిలదొక్కుకున్నాం. ఆహార కొరత భవిష్యత్‌లో రాకుండా ప్రభుత్వాలు జాగ్రత్త పడాలి. ప్రతి ఒక్కరూ ఆకలిలేని సమాజాన్ని తీసుకురావాలి. ఆహార నిల్వలను సంవృద్ధిగా నిల్వ చేసుకోవాలి. ముఖ్యంగా భారతదేశంలో దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న వారు పౌష్టికాహార లోపంతో ఇప్పటికీ ఉన్నారు. నేను కొత్త వంగడాలను సృష్టించింది పేదల ఆర్థిక వ్యవస్థ బాగుండాలనే. అదే ఒరవడి ఇప్పటికీ చేస్తున్నాను. నేటి శాస్త్రవేత్తలు ఆ దిశగా పనిచేయాలి. ప్రభుత్వాలు వ్యవసాయ శాస్త్రవేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కృత్రిమ విత్తనాల వల్ల ఈ దేశానికి నష్టం తప్ప లాభం ఉండదు. దేశీయ విత్తనాలను మన వాతావరణ పరిస్థితికి అనుగుణంగా వంగడాలతో పంటలు పండించాలి. పోషక విలువలు పెంచేలా ప్రభుత్వాలు కృషి చేయాలి. ముఖ్యంగా వ్యవసాయ రంగానికి భారీఎత్తున ప్రోత్సాహకాన్ని అందించాలన్నారు.

2017 సైన్స్ కాంగ్రెస్‌లో స్వామినాథన్ పిలుపు



స్వామినాథన్‌కు అశ్రునివాళి

స్వామినాథన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తూ...

ఎంఎస్ స్వామినాథన్‌కు నివాళి

ప్రజాశక్తి - క్యాంపస్

భారతదేశ హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌కు శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో శుక్రవారం నివాళి అర్పించారు. డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ పి.సుధాకర్, అసోసియేట్ డీన్ డాక్టర్ జి.ప్రభాకర్‌రెడ్డి, పాలకమండలి సభ్యులు డాక్టర్ పివి సత్యగోపాల్ సంతాపసభలో పాల్గొన్నారు. డీన్ పి.సుధాకర్ మాట్లాడుతూ ఆహార ఉత్పత్తుల వృద్ధిలో భారత్ స్వయం సమృద్ధి సాధించేందుకు విశేష కృషి చేసి, దేశం ఆకలి తీర్చిన మహనీయుడు ఎంఎస్ స్వామినాథన్ అన్నారు. అధిక దిగుబడినిచ్చే వరి రకాలను అభివృద్ధి చేయడంలో స్వామినాథన్ కీలక పాత్ర పోషించారన్నారు. హరిత విప్లవ పితామహుడుగా ఎంఎస్ స్వామినాథన్‌తో ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయానికి ఎంతో అనుబంధం ఉందన్నారు. ఆయన మరణం వ్యవసాయ రంగానికి తీరని లోటని అన్నారు. అసోసియేట్ డీన్ జి.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ చెన్నయ్‌లో ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చి ఫౌండేషన్ ద్వారా వ్యవసాయంలో వరి, గోధుమ నూతన వంగడాల ఆవిష్కరణలో ఆయన చేసిన కృషిని వివరించారు. 2001, జనవరి 15న తిరుపతి వ్యవసాయ కళాశాలలో నిర్వహించిన మిలీనియం లెక్చర్ కోసం ఆయన కళాశాలను సందర్శించారని, ఆయన ప్రసంగం ఎంతో స్ఫూర్తిని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నూతన వంగడాల సృష్టికర్త : అబ్దుల్ సుభాన్

ప్రజాశక్తి - బంగారు పాళ్యం

నూతన వంగడాల సష్టికర్త స్వామినాథన్ అని ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ సుభాన్ అన్నారు .శుక్రవారం మండలంలోని టేకు మంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వామినాథన్ మృతికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అబ్దుల్ సుభాన్ మాట్లాడుతూ భారతదేశ హరితవిప్లవ పితామహుడు గా పేరుగాంచిన ఎమ్ ఎస్ స్వామినాథన్ మృతి భారతదేశానికి తీరనిలోటని. వ్యవసాయ రంగంలో ఎన్నో సంస్కరణలు చేపట్టి వ్యవసాయ అభివద్ధి కోసం పనిచేసిన శాస్త్రవేత్తని. వారి కషి ఫలితంగానే దేశం హరితవిప్లవాన్ని అమలుచేసుకొని ఆహారఉత్పత్తుల్ని పెంచుకోగలిగిందనీ అన్నారు. బంగాళా దుంపలు, గోధుమలు, వరి మొదలగు ఆహారపంటల్లో కొత్త వంగడాలు,రసాయన ఎరువుల వాడకం ద్వారా మనదేశం స్వయం సమద్ధి దిశగా పయనిస్తుందన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షంషేర్ ఖాన్, వేణురెడ్డి, వెంకటస్వామి, వెంకటరమణ, కేశవులు, జయప్రకాష, అన్నపూర్ణాదేవి, శుభలక్ష్మి పాల్గొన్నారు.

బంగారుపాళ్యంలో...

షాపును ప్రారంభిస్తున్న హీరోయిన్ బిందుమాధవి

తాటిబెల్లం కాఫీ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతిలో నూతనంగా ఏర్పాటు చేసిన నెల్లై తాటిబెల్లం కాఫీ కేంద్రాన్ని ప్రముఖ సినీ హీరోయిన్ బిందుమాధవి శుక్రవారం ప్రారంభించారు. స్థానిక తిరుపతి-కరకంబాడి రోడ్డులోని గంగరామ్ కళ్యాణమండపం పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన నెల్లై తాటిబెల్లం కాఫీ కేంద్రం వద్దకు చేరుకున్న ఆమెకు నిర్వహకులు ఘనస్వాగతం పలికారు. బిగ్‌బాస్ ఫేమ్ ఇనయ్ సుల్తాన్‌తో కలిసి జ్యోతిప్రజ్వలన చేసిన హీరోయిన్ బిందుమాదవి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో మన ప్రాచీన సాంప్రదాయ రుచులతో నెల్లై తాటిబెల్లం కాఫీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అబినందనీయమన్నారు. ఆరోగ్యానికి అవసరమైన ఆహారాన్ని అందిస్తున్న ఈ కేంద్రంలోని పదార్థాలను తిరుపతి వాసులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తాటిబెల్లం కాఫీ కేంద్రం నిర్వహకులు మనోజ్, ప్రశాంత్ మాట్లాడుతూ తిరుపతి-తిరుచానూరు రోడ్డులో నెల్లై తాటిబెల్లం కాపీని ప్రారంభించిన అతి తక్కువ సమయంలో ఎంతో ప్రాచుర్యం చెంది ఒక ల్యాండ్‌మార్క్‌గా నిలిచిందన్నారు. తిరుపతి వాసులకు మరింత చేరువుగా నెల్లై తాటిబెల్లం కాఫీ 2వ బ్రాంచిని ఏర్పాటు చేశామన్నారు. ఇది సౌత్ ఇండియాలోనే 100వ బ్రాంచ్ అని తెలిపారు. ఇక్కడ తాటిబెల్లం హల్వా, తాటిబెల్లం ఐస్‌క్రీమ్, తాటిబెల్లం జ్యూస్, అరటిపువ్వు వడ, సాంప్రదాయ చిరుధాన్యాల అల్పాహారం. నాటు చక్కెరతో చేసిన మైసుర్‌పాక్, పనసపండు నెయ్యి, జామకాయ నెయ్యి, పైనాఫిల్ నెయ్యి, బీట్‌రూట్, ఖర్జూరం, క్యారెట్ నెయ్యితో చేసిన మైసూర్‌పాక్, బెల్లం బాధుషా, బెల్లం కొర్రెల బిస్కెట్, బెల్లం రాగి, బెల్లం సజ్జల బిస్కెట్ తదితర సాంప్రదాయ ఆహార పదార్థాలు లబిస్తాయన్నారు. ప్రారంభం సందర్బంగా బెల్లం కాపీ ఒకటి కొంటే మరొక్కటి ఉచితంగా అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తిరుపతి మేయర్ డాక్టరు శిరీషా, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్‌రెడ్డి, ముద్ర నారాయణ, కార్పొరేటర్ అనిల్‌కుమార్, మల్లెమొగ్గల ఉమాపతి పాల్గొన్నారు.

ఆటో నగర్‌తో అభివృద్ధి : ఎంఎల్ఎ

గూడూరు టౌన్ : ఆటోనగర్ ఏర్పాటు వల్ల గూడూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీరుతుందని, పర్యావరణాన్ని కాలుష్యం చేసే పరిశ్రమలను పట్టణానికి దూరంగా తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్ వెల్లడించారు . శుక్రవారం గూడూరు రెండో పట్టణ పరిధిలోని గాంధీనగర్ సమీపంలో నూతన ఆటోనగర్ ఏర్పాటుకు ఎమ్మెల్యే వరప్రసాద్ శంకుస్థాపన చేశారు . ఏ.పి ఐ.ఐ.సి అధికారులతో ఎమ్మెల్యే వరప్రసాద్ పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గూడూరు పట్టణంలో జనాభా పెరిగిపోతూ ఉందని, ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉందని అన్నారు. ఏపీఐఐసి అధికారులతో మాట్లాడి ఆటోనగర్ ఏర్పాటుకు 75 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని తెలిపారు. పట్టణంలో ఉండే పలు వాహనాల రిపేరు దుకాణాలు, స్క్రాప్ అంగళ్ళు, అన్ని ఆటోనగర్కు తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఆటోనగర్లో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని అదేవిధంగా ఇక్కడి నుండి వరగలి క్రాస్ రోడ్ జాతీయ రహదారి వరకు బైపాస్ రోడ్డుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి ,నాసిన నాగులు , పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు ,బత్తిని విజయ్ కుమార్ ,మురళి, అజీజ్ ,తదితరులు పాల్గొన్నారు .

శ్రీసిటీని సందర్శించిన ఏపీ పరిశ్రమల శాఖ కార్యదర్శి

ప్రజాశక్తి - వరదయ్యపాళెం

ప్రభుత్వపరిశ్రమలు, వాణీజ్య శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్.యువరాజ్ శుక్రవారం శ్రీసిటీని సందర్శించారు. మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికి శ్రీసిటీ అభివృద్ధి స్థితిగతులను వివరించారు. అనంతరం పరిశ్రమల సిఇఒలు, ఉన్నతాధికారులతో డాక్టర్ యువరాజ్ సమావేశమయ్యారు. శ్రీసిటీ వేగవంతమైన అభివృద్ధి పట్ల డాక్టర్ యువరాజ్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో భాగంగా పానాసోనిక్ లైఫ్ సొల్యూషన్స్ పరిశ్రమను డాక్టర్ యువరాజ్ సందర్శించారు. తిరుపతి జిల్లా పరిశ్రమల కేంద్రం జాయింట్ డైరెక్టర్ ఇ.ప్రతాప రెడ్డి, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీలో ఎన్.యువరాజ్‌కు సత్కారం

తిరుపతి మెడి సెంటర్ ప్రారంభం

ప్రారంభిస్తున్న మేయర్ డాక్టర్ శిరీష

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతిలో నూతనంగా ఏర్పాటు చేసిన జనరిక్ తిరుపతి మెడి సెంటర్ (టిఎంసి)ను తిరుపతి మేయరు డాక్టరు శిరీషా, డిప్యూటీ మేయరు భూమన అబినయ్‌రెడ్డి శుక్రవారం ప్రారంబించారు. స్థానిక శ్రీనివాసం కాంప్లెక్స్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఆ బ్రాంచి వద్ద వారు విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడ అన్ని రకాల జనరిక్ మందులు లభ్యమవుతాయన్నారు. ఔషదాల కొనుగోలుపై బారీ తగ్గింపు ఉంటుందని, రోగులు, వారి సహాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనహిత నిర్వహకులు, టిఎంసి అధినేత డాక్టరు రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట వ్యాప్తంగా ఇది 16వ బ్రాంచి అన్నారు. తిరుపతి నగరంలో ఇది 6వది అని, ఇక్కడ 2500 రకాల జనరిక్ మందులు, 50 రకాల సర్జికల్స్ వస్తువులు లభ్యమవుతాయన్నారు. 20 నుంచి 70 శాతం మేర జనరిక్ మందులుపై డిస్కౌంట్ కల్పిస్తున్నామన్నారు. మెంబర్‌షిప్ కార్డు సౌకర్యం కల్పిస్తున్నామని, దీని ద్వారా మరో 5శాతం అదనంగా డిస్కౌంట్ పొందవచ్చున్నారు. 8 సంవత్సరాలుగా ఔషదాల విక్రయాల్లో 8 లక్షల మంది వినియోగదారులకు పైగా మందులను విక్రయించామని గుర్తు చేశారు. టిటిడి, కార్పొరేషన్, సచివాలయ ఉద్యోగులకు సైతం సామాజిక సేవలో బాగంగా అదనపు డిస్కౌంట్ అందిస్తామన్నారు. ఈ అవకావాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్పొరేటర్ అమరనాథ్‌రెడ్డి, టౌన్‌బ్యాంక్ చైర్మేన్ కేతం జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

,వాహనమిత్ర ప్రారంభం సందర్భంగా ఆటోలో మంత్రి ఆర్‌కె రోజా, ఎంఎల్‌సి సిపాయి సుబ్రమణ్యం

వైఎస్ఆర్ వాహనమిత్రకు రూ.11.86 కోట్లు జమ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి ధ్యేయమని, వైఎస్ఆర్ వాహనమిత్రకు రూ. 11.86 కోట్లు జమ చేశామని మంత్రి ఆర్‌కె రోజా, జేసీ బాలాజీ తెలిపారు. రాష్ట్రస్థాయిలో రూ. 275.93 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. కలెక్టరేట్‌లోని వీసీహాలులో మంత్రి ఆర్‌కె రోజా, జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ, ఎంఎల్‌సి సిపాయి సుబ్రమణ్యం, సత్యవేడు ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం లబ్ధిదారులతో కలిసి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. జేసీ మాట్లాడుతూ వాహన ఇన్స్యూరెన్స్, రిపేరు ఖర్చుల నిమిత్తం వాడాలన్నారు. తిరుపతి జిల్లాలో ఇప్పటివరకూ 11,864మందిని ఈ పథకానికి అర్హులుగా గుర్తించామన్నారు. మెగా చెక్కును లబ్దిదారులకు అందజేశారు. కలెక్టరేట్ ఆవరణలో ఆటోను మంత్రి స్వయంగా నడిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ బసిరెడ్డి, రవాణా శాఖ అధికారి సీతారామిరెడ్డి, గూడూరు ఆర్డీవో ఆదినారాయణ, ఎంవిఐలు కుసుమ, శ్రీనివాసరావు, సుబ్రమణ్యం, పుత్తూరు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సామాజిక న్యాయంపై కెవిపిఎస్ పోరాటం

గూడూరు టౌన్ : సామాజిక న్యాయం కోసం కుల వివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ లో మహా ధర్నా జరిగింది. గూడూరు పట్టణ కె.వి.పి.ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడూరు కె.వి.పి. ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల ప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ల అభివద్ధి కొరకు కేటాయిస్తున్న సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పడుతున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీల అత్యాచార నిరోధక చట్టాన్ని నీరు గార్చే 41 సి.ఆర్.పి.సి.ని వెంటనే రద్దు చేయాలన్నారు .దళిత గిరిజనులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును 300 యూనిట్ల కు పెంచాలన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు . కోనేరు రంగారావు భూ కమిటీ సిఫారసులను అమలు చేసి అసైన్డ్ చట్ట సవరణ ఉపసంహరించాలని, పేదలకు మిగులు భూమి పంచాలన్నారు. డప్పు ,చర్మకారుల పెన్షన్ ను ఐదువేల రూపాయలకు పెంచాలన్నారు. స్మశాన వాటికలో పనిచేస్తున్న కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడుదాం- ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం బడుగు , బలహీన వర్గాల అభ్యున్నతికి కషి చేయాలన్నారు. ఈ ధర్నాలో నాయకులు సురేష్ , నారాయణ , ఖాదర్ బాషా , జయమ్మ , సుమతి , మంజుల , మస్థానమ్మ , రమణమ్మ పాల్గొన్నారు.

తిరుమల ఘాట్ రోడ్లలో ఆంక్షల సడలింపు : ఈవో

ప్రజాశక్తి - తిరుమల

ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాల రాకపోకలపై విధించిన ఆంక్షలను టీటీడీ సడలించింది. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం సాయంత్రం టీటీడీ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈవో ఏవీ ధర్మారెడ్డి ఈ మేరకు ప్రకటించారు.అలిపిరి కాలినడక మార్గంలో చిరుతల సంచారం నేపథ్యంలో భక్తుల భద్రత దష్ట్యా సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ద్విచక్ర వాహనాల రాకపోకలను టీటీడీ నిలిపివేసిన విషయం తెలిసిందే. టీటీడీ అటవీశాఖతో అధికారులతోపాటు రాష్ట్ర అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతంలో ఆరు చిరుతలను బంధించడంతో పాటు వారం రోజుల పాటు పూర్తిగా పరిశీలించిన తర్వాత ఎలాంటి ముప్పు లేదని నిర్ధారించారు. దీంతో శుక్రవారం నుంచి ఘాట్ రోడ్లలో రాత్రి 10 గంటల వరకు ద్విచక్ర వాహనాలను అనుమతించనున్నారు. అదేవిధంగా, అక్టోబరు 14న అంకురార్పణ, అక్టోబర్ 15 నుంచి 23వ తేదీ వరకు జరగనున్న నవరాత్రి బ్రహ్మోత్సవాలపై ఈవో సమీక్షించారు. ఈ సమీక్షలో జెఈవో వీరబ్రహ్మం, సీవీఎస్‌వో నరసింహకిషోర్ పాల్గొన్నారు.

వీవోఏలకు హెచ్‌ఆర్సీ అమలు చేయండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వీవోఏలను హెచ్‌ఆర్సీ పరిధిలోకి తీసుకురావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి వీవోఏల చేత గొడ్డు చాకిరి చేయించుకుంటున్న పాలక ప్రభుత్వాలు కనీస వేతన చట్టం పరిధిలోకి వారిని ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో శుక్రవారం సిఐటియు అనుబంధ వీవోఏల సంఘం జిల్లా విస్తత స్థాయి సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన పుల్లయ్య మాట్లాడుతూ వీవోఏల సమస్యలు పరిష్కరించమని అడిగితే జగన్ ప్రభుత్వం 64 జీవోను తీసుకొచ్చి మూడు సంవత్సరాలు కాలపరిమితితో ఇంటిక పంపించాలని చూడడం అన్యాయమన్నారు. ప్రతిపక్ష నేతగా ఎన్నికల వేళ జగన్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నీలదీశారు. జగన్ ప్రభుత్వ రాజకీయ వేధింపులు తట్టుకోలేక ఇప్పటికే కొంతమంది వివోఏలు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 5జీ నెటవర్క్ సౌకర్యం లేని ఆండ్రాయిడ్ ఫోన్లను వివోఏల చేతుల్లో పెట్టి పోకో యాప్ వినియోగించమంటే ఎలా సాధ్యమని ప్రశ్నించారు. జెండర్ విధానాన్ని రద్దు చేయాలనీ, వయస్సుతో నిమిత్తం లేకుండా విధుల్లో కొనసాగించాలనీ, సంఘాల మెర్జింగ్ పద్ధతి మానుకోవాలని సూచించారు. వివోఏలను హెచ్‌ఆర్సీ పరిధిలోకి తీసుకొచ్చి కనీస వేతనం రూ.26 వేలు చేయాలని డిమాండ్ చేశారు. వీవోఏల సంఘం జిల్లా నాయకుడు గెడి వేణు, సీఐటీయూ నాయకులు పెనగడం గురవయ్య, గంధం మణి తదితరులు పాల్గొన్నారు.

లేజర్ ప్రింటరు ఆవిష్కరణ

ప్రజాశక్తి-తిరుపతి సిటి

మినోషా ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో రూపొందించిన లేజర్ ప్రింటర్లను ఆ సంస్థ ఎండి అతుల్ థాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 27 సంవత్సరాలుగా వ్యాపారరంగంలో బలమైన నెట్‌వర్క్ కల్గి ఉన్నామన్నారు. సమకాలనీ డిజిటల్ ఇమేజింగ్ ఉత్పతులను అందించడంలో వినియోగదారుల మన్ననలను పొందామని వెల్లడించారు. ఇప్పటికే డిజిటల్ కాపీయర్లు, మల్టీ ఫంక్షనల్ పరికరాలు, లేజర్ ప్రింటర్లు, కట్ ఫీట్ పిపి ఉత్పతులు చేశామన్నారు. తాజా పయనీరింగ్ టెక్నాలజీని వినియోగించి లేజర్ ప్రింటర్లను రూపొందించామన్నారు. ఈ ప్రింటర్లు సరికొత్త సాంకేతికతతో కూడిన అత్యుత్తమ నాణ్యతను అందిస్తుందన్నారు. డీలర్‌షిప్‌ల నుంచి అత్యదిక బుకింగ్‌లు పొందిన వారికి బంపర్ బహుమతులు అందిస్తున్నామన్నారు. ఇప్పటికే పలు బుకింగ్‌లు చేసిన పలువురు డీలర్లకు సరికొత్త హుండాయ్ ఎక్స్‌టర్ కారును బంపర్ బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రికో కంపెనీ మార్కెటింగ్ జిఎం స్టీవెన్‌బర్గర్, మినోషా కంపెనీ ప్రతినిధులు, డీలర్లు పాల్గొన్నారు.

3కే రన్ విజయవంతం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ప్రపంచ హదయ దినోత్సవం సందర్భంగా ఎంజీఎం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 3కే రన్ విజయవంతమైంది. ఈ కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు, మునిసిపల్ కమిషనర్ రమేష్ బాబు, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి కుమారుడు ఆకాష్ రెడ్డి, ఎంజీఎం సంస్థల డైరెక్టర్ గుడ్లూరు మయూర్ జెండా ఊపి ప్రారంభించారు. 350 మందికి పైగా ప్రజలు, విద్యార్థులు 3కే రన్ లో పాల్గొని తమ గుండెను పదిలం చేసుకునే ప్రయత్నం చేశారు. కార్డియాలజిస్ట్ వివేక్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో..

ఆస్టర్ నారాయణాద్రిలో... :

అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ లో కేవలం నాలుగు నెలల లోనే డాక్టర్ పొందూరు త్రిలోక్ ఆధ్వర్యంలో అత్యధిక రేటుతో 100 కార్డియోథొరాసిక్, వాస్కులర్ (సిటివిఎస్)శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసినట్లు సిఓఓ డాక్టర్ శ్రీధర్ ముని తెలిపారు. స్థానిక రేణిగుంట రోడ్డు సమీపంలోని ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ లో 100 సర్జరీలు విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా డాక్టర్ త్రిలోక్ కు శుక్రవారం సన్మానం చేశారు..ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ ముని మాట్లాడుతూ అతి తక్కువ కాలంలో దాదాపు 100 ఓపెన్ హార్ట్ సర్జరీలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు . ఈ కార్యక్రమంలో మెడిసిన్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ, సీనియర్ కన్సల్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సునందకుమార్‌రెడ్డి, ఎస్‌వి ప్రసాద్ పాల్గొన్నారు.

తిరుపతి ఆస్టర్ నారాయణాద్రిలో..

సీఎం జగన్‌ను కలిసిన సునీల్ చక్రవర్తి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని శుక్రవారం విజయవాడలో వాహన మిత్ర కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ సభ్యులు ముత్తంశెట్టి సునీల్ చక్రవర్తి కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం చేస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండాలని ప్రజలను కోరుతున్నానన్నారు.

యూటీయఫ్ స్వర్ణోత్సవాలను జయప్రదం చేయండి

వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఉపాధ్యాయ వృత్తిలో నుండి ఉద్యమ నాయకులుగా ఎదిగిన ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగా నేడు ఉపాధ్యాయులు అనుభవిస్తున్న అనేక సౌకర్యాలకు ఫలితంగా ఉన్న ఏకైక సంఘం ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 49 సంవత్సరాలు పూర్తి చేసుకుని 50 సంవత్సరాలలో అడిగిన సందర్భంగా ఆ సంఘం భ్రాణి ఆ సంఘం నీతి నిజాయితీ గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులకు మరింత సేవలందించడంలో ముందుండాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం పుత్తూరు మెయిన్ స్కూల్లో ఆ యుటిఎఫ్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవ ప్రారంభ వేడుక గోడపత్రికను ఇతర సంఘ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలతో పాటు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యారంగానికి ఎన్నో సేవలందించిన ఘనత యూటీఎఫ్ దేనన్నారు. జిల్లా సహాధ్యక్షులు కందల శ్రీదేవి, జిల్లా కార్యదర్శి ఎస్ శేఖర్ లు మాట్లాడుతూ యుటిఎఫ్ రాష్ట్రంలో ఒక నూతన వరవడికి శ్రీకారం చుట్టిందని, ఇలాంటి సంఘంలో సభ్యులుగా ఉన్నందుకు ప్రతి ఉపాధ్యాయుడు గర్వపడాలని, గత తరం నాయకులు అందించిన ఆదర్శాలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ఉపాధ్యాయులకు మరింత చేరువయ్యేందుకు ప్రయత్నించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి మునెయ్య, గీతమ్మ, జయలక్ష్మి, సురేష్, రాజగోపాల్, మునిరత్నం, రాజేష్, మునీశ్వర్, మునికుమార్, తులసి రాంపాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను జనంలోకి తీసుకెళదాం :కలెక్టర్

ప్రజాశక్తి -గూడూరు : జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఎంతో మేలు చేకూర్చుతుందని తిరుపతి కలెక్టర్ వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం కింద చేపట్టాల్సిన అంశాలపై సీఎం జగన్మోహన్ రెడ్డి అధికారులకు వివరించారు. ఈ క్రమంలో భాగంగా గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వెంకట రమణారెడ్డి, ఆర్డీఓ కిరణ్ కుమార్ ఇతర అధికారులు సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని వివరాలను నమోదు చేసుకున్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు వైద్య , ఇతర శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆర్డీఓ కిరణ్ కుమార్ సూచించారు. ఈ మేరకు టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం జగన్మోహన్ రెడ్డి వివరాలు వెల్లడించారు. గ్రామాలు, వార్డు లో ఓపెన్ గా నిర్వహించే శిబిరాల్లో ప్రజలు సంతృప్తి చెందే విధంగా సేవలు ఉండాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం నుండి ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్డీఓ వివరించారు.

రెండు కేసుల గంజాయి, సారా స్వాధీనం

ప్రజాశక్తి - గూడూరు : చిల్లకూరు మండలం బూదనం టోల్ ప్లాజా వద్ద రెండు కేసుల గంజాయి, లీటర్ నాటు సారా ను వేర్వేరు దాడులలో స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సెబ్ సిఐ విజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం గూడూరు రెండవ పట్టణంలోని సెబ్ కార్యాలయంలో అదుపులో తీసుకున్న వ్యక్తులు, గంజాయి, నాటుసారా మీడియా ఎదుట హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, సెబ్ ఏఎస్పీ రాజేంద్ర ఆదేశాల మేరకు బుధవారం చిల్లకూరు మండల పరిధిలోని బూదనం టోల్ ప్లాజా వద్ద జాతీయ రహదారిపై గూడూరు సెబ్ టీమ్ వాహనాలను తనిఖీ చేశామన్నారు. ఈ వాహనాల తనిఖీల్లో రెండు కేసులు నమోదయ్యాయన్నారు. ఒక ప్రైవేట్ బస్సులో ప్రయాణిస్తున్న గంజాయి కలిగిన బెంగళూరుకు చెందిన ఒక వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుండి రెండు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నాన్నారు. కర్ణాటక రాష్ట్రం బెంగుళూరుకు చెందిన ఎం. కిరణ్ ఈ గంజాయిని ఒక్కో కేజీ 3500 రూపాయలు చొప్పున మొత్తం 7 వేల రూపాయలకు శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకు కు చెందిన గోపి అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేశాడన్నారు. ఇతనికి గత మూడేళ్లుగా గంజాయి తాగే అలవాటు ఉందన్నారు. ఈ క్రమంలో అతను సేవించేందుకు మిగిలిన గంజాయిని బెంగళూరులో అమ్ముకోవడానికి ఈ గంజాయిని తీసుకుని వెళుతున్నాన్నారు. ఇతను ఈ గంజాయిని చిన్నచిన్న 10 గ్రాముల పాకెట్లుగా మార్చుకుని ఒక్కో పాకెట్ 300 రూపాయలు చొప్పున మొత్తం 60 వేల రూపాయలకు అమ్ముకుంటానని చెప్పాడన్నారు. వాహనాల తనిఖీలలో ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సులో ప్రయాణిస్తున్న నాటుసారా కలిగిన ఒడిషా రాష్ట్రానికి చెందిన ఒక వ్యక్తిని పట్టుకొని, అతని వద్ద నుండి లీటర్ నాటు సారాను స్వాధీనం చేసుకున్నాన్నారు. నిందితుడు ఒరిస్సాకు చెందిన నాగార్జున కుడుం అని, ఈ సారాయిను అతని గ్రామంలో 500 రూపాయలకు ఒక వ్యక్తి వద్ద కొనుగోలు చేసి తను కొంచెం సేవించి మిగిలిన సారాను అమ్ముకోవడానికి తీసుకుని వెళుతున్నాన్నారు. ఈ దాడులలో గూడూరు సెబ్ సిఐ పి. విజయ్ కుమార్, ఎస్ఐ ఎ. శేషమ్మ, హెచ్సీ ఎం. కిరణ్ సింగ్, పి. రమేష్ , వీఎస్. ప్రసాద్, ఎం. కృష్ణ, షేక్.భాష, టీజీ. ఆనందబాబు, రామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కేవిబి పురం: కెవి బి పురం మండలంలోని పాతపాలెం గ్రామం లో నివాసముంటున్న అయ్యప్ప (40) శుక్రవారం ఉదయం వద్ద రేకులు వేయాలని గ్రామస్తులతో కలిసి తమిళనాడు లోని ఊత్తుకోటకి వెళ్లారు. రేకులు తీసుకుని వాటిపై కూర్చొని వస్తుండగా పిచ్చాటూరు సమీపాన గొల్ల కండ్రిగ వద్ద రేకు జారి అయ్యప్ప ట్రాక్టర్ కింద పడి మృతి చెందాడు. వెంటనే పోలీసులు సంఘ టన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమి త్తం పుత్తూరు ఏరియా హాస్పిటల్ కు తరలించారు.

1 నుంచి 'స్వచ్ఛత హి సేవ'

ప్రజాశక్తి - గూడూరు టౌన్: స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు భాగంగా అక్టోబర్ 1వ తేదీ ఒక గంట పాటు ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత శ్రమదానం లో పాల్గొని సహకరించాలని గూడూరు పట్టణానికి చెందిన స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పోకల దేవసేనమ్మ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ దేవసేనమ్మ కమిషనర్ వెంకటేశ్వర్లు స్వచ్ఛత హి సేవా కార్యక్రమ పోస్టర్ ను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా పోకాల దేవసేనమ్మ మాట్లాడుతూ స్వచ్ఛతహిలో భాగంగా ఒకటవ తేదీ ఒక గంటపాటు పరిసరాల పరిశుభ్రత శ్రమదానంలో పాల్గొనాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత వల్ల వ్యాధులు రాకుండా చూసుకోవచ్చని స్వచ్ఛ గూడూరు కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని సహకరించాలన్నారు. ఈ కార్యక్ర మంలో పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు , వైసిపి నాయకులు సాయి, ముని, ఇమ్రాన్, జమృత్ వాసు, మున్సిపల్ సచివాలయ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : భారతీయులందరూ ఒక్కటేనని, దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పేందుకు 'మేరా మట్టి, మేరా దేశ్'ను నిర్వహించినట్లు ఎంఈఓ రఫూఫ్ తెలిపారు. గూడూరు పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పురవీధుల్లో దేశ నాయకుల చిత్రపటాలతో అవగాహన ర్యాలీ చేపట్టారు. పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులు పురవీధుల్లో దేశ నాయకుల చిత్రపటాలతో అవగాహన ర్యాలీ చేపట్టారు. భారతీయులందరూ ఒక్కటేనంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రఫూఫ్, ప్రధానో పాధ్యాయురాలు భారతి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఏర్పేడు : ఏర్పేడు మండలం పాత వీరాపురం, ఆమందూరు, సదాశివపురం, చిందేపల్లి గ్రామ పంచాయతీలలో నా భూమి నా దేశం కార్యక్రమం ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. త్యాగధనుల వీర భూమి నా దేశం అని భారతదేశం మట్టిలోనే త్యాగం వుందని పాత వీరాపురం ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భువనేశ్వర్ తెలిపారు. ఆజాదీక అమృత మహోత్సవ్ లో భాగంగా మేరీ మట్టి మేరీ డే అనే కార్యక్రమంలో కలశంలో మట్టిని సేకరించి హారికని భరతమాత వేషధారణలో ర్యాలీ నిర్వహించారు. సదాశివపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రసంగించారు. ఆమందూరు ఎంఈఓ ప్రేమ లత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాత వీరాపురం ప్రాథమిక కోన్నత పాఠశాల ఉపాధ్యాయులు దేవరాజులు, పద్మజ, వెంకటేశ్వర్లు, ఉషారాణి , అమందూరు ఎంపీపీ ఎస్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవయ్య, ఉపాధ్యా యులు ఆదినారాయణ , సునీత, సుమతి, పద్మ సదాశివపురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు భక్తవత్సలం, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

తడ: నామట్టి నా దేశం లో భాగంగా మండలం లోని ప్రతి పాఠశాల నుంచి శుక్రవారం మట్టి సేకరించి అమృత కలశం తయారు చేసి వాటి అన్నింటినీ మండల విద్యాశాఖాధికారి వారి కార్యాలయం తడ కు చేర్చారు. వాటితో మండల స్థాయి లో ఒక అమృత కలశం తయారు చేశారు. ఈ కలశం ను శనివారం జిల్లాకు చేర్చుతా మన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి 2 మల్లికార్జున రావు , సి ఆర్ పి లు బాలరాజు, గోపినాథ్, మునస్వామి, షణ్ముఖి పాల్గొన్నారు.

స్వీయ సామర్థ్యాలపై అవగాహన

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రం రీసర్చ్ అసోసియేట్ డాక్టర్ .టి.చైతన్య పిల్లల స్వీయ సామర్థ్యాలను పెంపొందించుకోవడం ఎలా అనే అంశం పై శ్రీ పద్మావతి గర్ల్స్ హై స్కూల్ బాలాజీ కాలనీ లో శుక్రవారం అవగాహన నిర్వహించారు. డాక్టర్ టీ.చైతన్య మాట్లాడుతూ వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా, సామాజిక పరంగా వచ్చే వడి దుడుకులను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాలను పెంపొం దించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. దీని కోసం మానసికంగా దృఢంగా ఉంటూ వారి లక్ష్యాలను చేరుకోవా లనన్నారు. ఈ కార్యక్రమంలో పద్మావతి గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వి.పద్మావతిఇతర ఉపాధ్యా యురాలు, మహిళా అధ్యయన కేంద్ర రీసెర్చ్ అసిస్టెంట్స్ వి.ప్రీతి, విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు మైక్ సెట్ వితరణ

ప్రజాశక్తి- రేణిగుంట : ప్రాథమిక దశ నుండి విద్యార్థులకు సభ భయం పోగొట్టి మంచి వక్తలుగా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఉందని వైసీపీ యువనేత సందీప్ రెడ్డి అన్నారు. శుక్రవారం రేణిగుంట మండలంలోని వెంకటాపురం పంచాయతీ రేణిగుంట అగ్రహారం ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు మండల వైసిపి ఇన్చార్జ్ బియ్యపు పవిత్ర రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ యువనేత సందీప్ రెడ్డి మైక్ సెట్ ను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ కుమార్, ఉపాధ్యాయులు వరదారెడ్డి, ఇందిరమ్మ, స్థానిక నేతలు చంద్రశేఖర్ రెడ్డి, ముని రాజా, వేణుగోపాల్, ధర్మ పాల్గొన్నారు.

ఎన్‌సిసి మొదటి బ్యాచ్ ఎంపిక

ప్రజాశక్తి-పాకాల: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ సి సి క్యాడేట్స్ ఎంపిక చేసినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ మోహిద్దీన్ భాష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29 ఆంధ్ర బెటాలియన్,తిరుపతి అధికారులు ప్రసాద్,సుఖ్వెన్ సింగ్ ల ఆధ్వర్యంలో ఈ క్యాడెట్ లను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. 56 మందిని ఎన్ సి సి క్యాడెడ్స్ గా ఎంపిక చేస్తారని, గత ఏడాది కళాశాలకు ఎన్ సి సి యూనిట్ మంజూరు కాగా ఏ విద్యా సంవత్సరం మొదటి బ్యాచ్ ను ఎంపిక చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఆఫీసర్ డాక్టర్ కే ఈశ్వరబాబు,వైస్ ప్రిన్సిపల్ సురేంద్ర పాల్గొన్నారు.

6న చలో విజయవాడను జయప్రదం చేయండి: సిఐటియు

మాట్లాడుతున్న జిల్లా సిఐటియు ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు బివి రమణయ్య

ప్రజాశక్తి - గూడూరు టౌన్: ఆటోవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అక్టోబర్ 6న తేదీ చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవాడను జయప్రదం చేయాలని కోరుతూ తిరుపతి జిల్లా సిఐటియు ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు బివి రమణయ్య పిలుపు నిచ్చారు. సిఐటియు ఆటో డ్రైవర్ల యూనియన్, కోట, చిల్లకూరు, వాకాడు, తోట మార్కెట్ ఆటో డ్రైవర్ల యూనియన్ జనరల్ బాడీ సమావేశం గూడూరు సిఐటియు కార్యాలయంలో శుక్రవారం ఆ యూనియన్ పట్టణ అధ్యక్షులు పి. లక్ష్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గూడూరు శాఖ కార్యదర్శి జోగి శివకుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో సిఐటియు తిరుపతి జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.వి.రమణయ్య మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫారం వేసుకొని బండికి సంబంధించిన కాగితాలు అన్నీ సరిగా ఉంచుకొని, తమ కుటుంబాన్ని తలుచుకొని, ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా డ్రైవింగ్ చేయాలని ప్రయాణికుల పట్ల సత్ప్రవర్తన, మర్యాదపూర్వకంగా మెలగాలని సూచించారు. ఆటో కార్మికులు దీర్ఘకాలికంగా ఉన్న పలు సమస్యలు పరిష్కారం కై "ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్' ఇచ్చిన పిలుపుమేరకు (ఎఐఆర్‌టడబ్ల్యుఎఫ్) అక్టోబర్ ఆరవ తేదీ చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్న విజయవాడను జయప్రదం చేయాలని కార్మిక రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు సాధనకై జీవో నెంబర్ 21 రద్దు చేయాలని, గ్రీన్ టాక్స్ రద్దు చేయాలని పెంచిన త్రైమాసిక రవాణా పన్నులను రద్దు చేయాలని, వాహనాలు నిలుపుకునేందుకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని కోరారు. ఆటోలు, ట్రక్కులు, ఇతర వాహనాలు కొనుగోలుకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలని డ్రైవర్లకు ప్రమాద బీమా ఏర్పాటు చేయాలని, పెంచిన పెట్రోల్, డీజిల్, పెట్రోలు ధరలను తగ్గించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టనున్న చలో విజయవాడ ను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక చేశారు. అధ్యక్షులుగా శ్రీపతి పాల్, ఉపాధ్యక్షులుగా చనుమూరు సుధాకర్, కార్యదర్శిగా తురక వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా ఏ.మురళి, ట్రెజరర్ మల్లి.గురవయ్య ను, కమిటీ సభ్యులుగా టీ.శ్రీనివాసులు రెడ్డి బల్లి పవన్, ఇ .మణి, ఎం.మహేష్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి బి. రమేష్, బి.చంద్రయ్య పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధితో కుటుంబం పురోభివృద్ధి: ఏపిఎం



మాట్లాడుతున్న ఏపిఎం పద్మావతి

ప్రజాశక్తి -దొరవారిసత్రం : కుటుంబ పోషణలో ప్రధాన పాత్ర వహిస్తున్న మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తే.. ఆ కుటుంబం అన్ని విధాల పురోభివృద్ధి సాధిస్తుందని ఏపీఎం పద్మావతి పేర్కొన్నారు. దొరవారిసత్రం మండలం లోని శ్రీ శక్తి భవనంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన విజన్ బిల్డింగ్ లక్ష్యాలపై జరిగిన శిక్షణా తరగతులు శుక్రవారం ముగిసాయి. ఈ సందర్భంగా మండల పరిధిలోని సంఘ బంధం అధ్యక్షులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ ప్రతి కుటుంబంలోని మహిళలు కుటుంబాన్ని ఆర్థిక ప్రగతి వైపు నడిపించాలంటే పొదుపు చేయడం ఆదాయంతో కూడిన వ్యాపారాలు నిర్వహించడం చేసుకోవాలని సూచించారు. ప్రతి పొదుపు గ్రూపు అభివృద్ధివైపు అడుగులు వేయాలంటే వాటి సారథులైన సంఘ బంధం అధ్యక్షురాలు ముందు చూపు కలిగి లక్ష్య సాధనకు ముందుకు అడుగులు వేసేలా ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధికి సూచనలు, సలహాలు శిక్షణ లు వంటివి ఏర్పాటు చేసుకోవాలని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న తక్కువ వడ్డీ రుణాలు తీసుకొని అభివృద్ధి చెందాలన్నారు. కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్నా, పిల్లల చదువులు సాగాలన్నా ప్రధానంగా ఆ కుటుంబం ఆర్థిక ప్రగతి సాధిస్తేనే ఈ లక్ష్యాలు చేరుకోవచ్చన్నారు రాబోవు ఐదేళ్లలోపు విజన్ కలిగి పొదుపు గ్రూపులు సామాజిక, ఆర్థిక ప్రగతి బాటలో పయనించాలని, దీనికై సంఘ బంధం అధ్యక్షులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ సహాయ సహకారాలు అందిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసిలు చంద్రయ్య, నారాయణ, ఉషారాణి పోలమ్మ, వివోఏలు లావణ్య, రవణమ్మ, నిరోషా, దయామణి పాల్గొన్నారు.

ఐఈఈఈ టెక్నికల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగం

- డాక్టర్ జయప్రకాశన్



ప్రజాశక్తి -రేణిగుంట: ఐఈఈఈ టెక్నికల్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని హైదరాబాద్ ఐఈఈఈ ట్రెజరర్ డాక్టరు జయ ప్రకాశన్ తెలిపారు. రేణిగుంట మండలంలోని కరకంబాడి రోడ్ లో వున్న శ్రీరామ ఇంజినీరింగ్ కాలేజ్ లో ఈ నెల 27వ తేదీన ఐఈఈఈ డబ్ల్యూఐఈ అఫినిటీ గ్రూప్ ఐఈఈఈ సెన్సార్స్ కౌన్సిల్ చాప్టర్ ను శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైద్రాబాద్ సెక్షన్ ఐఈఈఈ ట్రెసరర్ డా.వి. జయప్రకాసన్ మాట్లాడుతూ ఐఈఈఈ టెక్నికల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. శాస్త్ర సాంకేతిక విషయాలు అందులో ఉంటాయన్నారు. ఇలాంటి సంస్థలతో భాగస్వామ్యం చేసుకొని శ్రీరామ్ యాజమాన్యం విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జయచంద్ర మాట్లాడుతూ సెన్సార్స్ అనే విషయం మీద విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ సెక్షన్ ని తమ కాలేజ్ లో ప్రారంభిస్తున్నామన్నారు. దీనికి అనుమతి ఇచ్చిన కళాశాల యాజమాన్యం కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి,డైరెక్టర్స్ మన్నెం రామసుబ్బారెడ్డి, మన్నెం అరవిందుకుమార్ రెడ్డి, ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ కౌన్సిలర్ డా.ఏ.ముని శంకర్, ఫ్యాకల్టీ అడ్వైసర్ డా.బి.లలిత, యస్ చక్రి శ్రీధర్ విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్న తరహా పరిశ్రమలపై అవగాహన



ప్రసంగిస్తున్న కళాశాల చైర్మన్ డాక్టర్ ఉమామహేశ్వర్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: పట్టణంలోని స్థానిక గోవిందపాలెం లోని శ్రీవిద్య డిగ్రీ, ఎంబీఏ కళాశాలలో శుక్రవారం భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఎంటర్ప్రెన్యూర్ షిప్ మంత్రిత్వ శాఖ (ఎంఎస్ఎం) ఆధ్వర్యంలో విద్యార్థులకు చిన్న తరహా పరిశ్రమల స్థాపన, నిర్వహణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీవిద్య కళాశాలల చైర్మన్ డాక్టర్ జి.ఉమామహేశ్వర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ డిగ్రీ కోర్సు పూర్తి అయిన తర్వాత ఉద్యోగాల కోసమే ఎదురు చూడకుండా చిన్న,మధ్య తరహా పరిశ్రమలను స్థాపించడం ద్వారా ఉపాధి పొందుతూ ఎంటర్ప్రె న్యూరు గా ఎదగాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ఎంఎస్ఎం ఈ మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ఎల్ఎన్ కుమార్ , తిరుపతి జిల్లా ఇండస్ట్రీస్ ప్రమోషన్ ఆఫీసర్ కె.హరి కృష్ణ. మాట్లాడుతూ చిన్న, మధ్య తరహా పరిశ్రమలను స్థాపించడానికి ఎలాంటి వనరులు అవసరం? వాటిని ఎలా స్థాపిం చాలి? కావలసిన ట్రెనింగ్ అంశా లు, మార్కెటింగ్, ఆర్థికంగా ప్రభుత్వం నుంచి అందే ప్రోత్సాహ కాలు మొదలైన వాటి గురించి వివరించారు. ఎంఎస్ ఎం ఈ ద్వారా సొంతం గా పరిశ్రమల స్థాపన ద్వారా నిరుద్యోగ సమస్యను తగ్గించ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎం ఈ మార్కెటింగ్ కన్సల్టెన్సీ జి సుమంత్, పిఎస్ అరవింద్, శ్రీ విద్యా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యం మాణిక్యం, ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవి వర్మ, అధ్యాపకులు రవి రెడ్డి, డాక్టర్ హరిహరన్, శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వ అరాచకాలపై పోరాటం: మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి -గూడూరు రూరల్: టిడిపి శ్రేణులు, జనసేన శ్రేణులు కలసి ఒక కుటుంబంలా ఐక్య కార్యాచరణలతో ప్రస్తుత వైసిపి ప్రభుత్వం అరాచకాలపై పోరాటాలు చేస్తామని టిడిపి మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలిపారు. తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని జనసేన కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో టిడిపి నాయకులు జనసేన నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యాలయానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే టిడిపి నాయకులను, జనసేన నాయకులను సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపిన సమయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడుకు సంఘీభావం తెలుపుతూ టిడిపితో కలిసి జనసేన ఉమ్మడిగా ఎన్నికల్లో పోటీ చేస్తుందని ప్రకటించడంతో టిడిపి శ్రేణులలో ఆత్మస్థైర్యం కలిగిందని, అక్టోబర్ రెండవ తేదీన ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలో తలపెట్టిన మౌన దీక్షను విజయవంతం చేసేందుకు ఇరుపార్టీల నాయకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ రెడ్డి,పట్టణ టిడిపి అధ్యక్షుడు శ్రీనివాసులు, మండల టిడిపి అధ్యక్షుడు వెంకటేశ్వర్ రాజు , టిడిపి అధికార ప్రతినిధి చెంచురామయ్య , జనసేన పట్టణ,మండలాల అధ్యక్షులు పెద్దిశెట్టి ఇంద్రవర్ధన్, పాలిచర్ల భాస్కర్, దామవరపు బాల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ప్రతిభ వెలికి తీసేందుకే హ్యాకథాన్

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : గూడూరు పట్టణ పరిధి లోని ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 28వ తేదీ ఉదయం నుండి 29వ తేదీ ఉదయం వరకు నిరంతరాయంగా 24 గంటల పాటు ప్రిలిమినరీ హ్యాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెయ్యి మంది విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మోహన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల్లో ప్రతిభను పెంపొందించేందుకు ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని 'నెదర్లాండ్' కి ఎంపిక చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో, ధనంజయ, రాజయ్య, సురేష్, శిరీష పాల్గొన్నారు.

బాబు కోసం మేము సైతం..

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి : చంద్రబాబు కోసం మేము సైతం సిద్ధం అంటున్నారని టిడిపి ఎస్సీ విభాగం నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. స్థానిక ఎన్టీఆర్ భవన్ వద్ద చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ శుక్రవారం ఎస్సీ విభాగం నాయకులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. బాబు కోసం న్యాయ పోరులో ఎస్సీల సత్తా ఏంటో జగన్ ప్రభుత్వానికి చూపుదామంటూ సుధీర్ పిలుపునిచ్చారు. చుక్కల రమేష్, గాదిపాకుల గోపినాథ్, సునీల్, భాస్కరయ్య, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

స్విమ్స్ లో వైద్యుల నియామకాలు చేపట్టాలి

ప్రజాశక్తి - క్యాంపస్ : ఏపీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి. కుమార్ కలిసి త్వరలో వైద్యుల నియామకాలను చేపట్టాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నారాయణ గౌడ్ మాట్లాడుతూ రాయలసీమకే తలమానికమై నిత్యం వందలాది మంది రోగులకు వైద్య సదుపాయాలు కల్పిస్తున్న స్విమ్స్ దేశవ్యాప్తంగా ప్రత్యేకమైన గుర్తింపును కలిగి ఉందన్నారు. కొన్ని విభాగాలలో వైద్యుల కొరత ఉన్నందున ఇటీవల స్విమ్స్ వైద్యుల నియామకాల కోసం నోటిఫికేషన్ జారీ చేశారు. వైద్యుల నియామకాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్, రోస్టర్ విధానం పాటించి రిజర్వేషన్ వర్గాలకు న్యాయం చేయాలని కోరారు. స్విమ్స్ వైద్యుల నియామకాలలో ప్రతిభకు పెద్దపీట వేయాలని కోరారు. డైరెక్టర్ ను కలిసిన వారిలో నాగవర్ధన్ బాబు, మహేష్ గౌడ్ ఉన్నారు.

జాబ్ మేళాలో 28 మంది విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-పాకాల: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 28 మంది విద్యార్థులు జాబ్ మేళాలో ఎన్నికైనట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ మొహిద్దీన్ భాష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జెకెసి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 28 మంది ఎన్నికయ్యారని అన్నారు విద్యార్థులు అపోలో ఫార్మసీ లో పదిమంది, క్వెస్ కార్ప్స్ లిమిటెడ్ 18 మంది విద్యార్థులు ఎన్నికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో జెకెసి సమన్వయకర్త ఎస్ వి రమేష్ కుమార్, అపోలోకు చెందిన అల్లు వాసు, ఫ్లిప్కార్ట్ మనిమేగల, క్విస్ కార్ప్స్ కు చెందిన వినయ్ కుమార్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఐ ఈశ్వరయ్య బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - యర్రావారిపాలెం: యర్రావారిపాలెం నూతన ఎస్ఐగా బదిలీ పై వచ్చిన రేణిగుంట అర్బన్ ఎస్ఐ ఈశ్వరయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మండలంలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నాటు సారా తయారీ ఎర్రచందనం, క్రిమినల్ కేసులు, ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చట్టపరంగా కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

లబ్ధిదారులకు చెక్కును అందిస్తున్న మంత్రి రోజా

4,834 మందికి వాహనమిత్ర:ఆర్డీవో

ప్రజాశక్తి - గూడూరు రూరల్: రాష్ట్రవ్యాప్తంగా సొంత వాహనం కలిగిన ఆటో డ్రైవర్ లకు క్యాబ్ డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం 5 వ విడత వాహన మిత్ర నగదును జమ చేసింది. తిరుపతి పట్టణంలో జిల్లా స్థాయిలో వాహన మిత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి రోజా ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు నమూనా చెక్కు ను అందచేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్డీవో ఆదినారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాహన మిత్ర పథకం కింద గూడూరు లో 4, 834 మంది కి వాహన మిత్ర నగదు జమ కానుంది అని తెలిపారు.

మహారాజశ్రీ శ్రీకాళహస్తి XII అదనపు జిల్లా జడ్జి కోర్టులో
O.S.NO. 83 / 2023

మేకలత్తూరు రాజమ్మ మరియు వగైరా ...వాదులు
మరియు
మేకలత్తూరు అరుణాచలం మొదలి మరియు వగైరా .....ప్రతివాదులు

సమన్లు

D7. మేకలత్తూరు దేవి, W/o అన్నాదొరై నియర్ అంకాళపరమేశ్వరి బస్టాండ్, మిన్నల్ గ్రామం పోస్ట్, వేలూరు జిల్లా.
D8. మేకలత్తూరు మేరి, D/o మురుగప్ప మొదలి ఏకాంబరకుప్పం గ్రామం & పోస్ట్, నగరి మండలం.

ఇందుమూలముగా పై కేసు నందలి ఏడు మరియు ఎనిమిది ప్రతివాదులైన మీకు తెలియజేయడం ఏమనగా పై కేసు నందు మీ హాజరు కోరుతూ O.S.NO. 82 / 2023 వాయిదా 20-10-2023న కలదు. కావున మీరు గానీ, మీ తరపున ప్లీడరు గానీ 20-10-2023న ఉదయం 10.30గం॥లకు పై కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవచ్చును. అట్లు హాజరు కాని పక్షములో మీ పరోక్షమున కేసు తీర్మానించచబడును.

ఇట్లు,
సి. వెంకటస్వామి, వాది తరపు న్యాయవాది

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT PUTTUR
O.S. No. 2 / 2020

BETWEEN :
K. Prabhavathi @ Prabhavathamma .... Plaintiff
And
Poola Ganapathi and others ..... Defendants

SUMMONS TO DEFENDANTS NO. 1, 2, 7 &9

D1). Poola Ganapathi, S/o Poola Venkataiah, Hindu, aged about 42 yeras, Cultivation.
D2).Chukka Sekhar, S/o Chukka Ramachandraiah, Hindu, aged about 47 yeras, Cultivation.
D1 & D2 residing at Padiredu Village and Post, Vadamalapeta Mandal, Tirupati District.
D7).C. Sumalatha, W/o Munirathnam, Hindu, aged about 30 yeras, Housewife, residing at Mangalm Quarters, Tirupati Rural Mandal, Tirupati Dist.
D9). P. Menaka, W/o Devendra, Hindu, aged about 25 yeras, Housewife, residing at Auto Nagar H/W Tirupati Rural Mandal, Tirupati Dist.
..... Defendants No. 1, 2, 7 and 9

Please take summons that the above case was filed by the Plaintiff as against you and some others for declaration and also, Consequential relief of permanent injunction in the above court and the same is posted on 19-10-2023. Hence you are here by directed to attend before the above court at about 10.30 A.M, either in person or through advocate. Otherwise the above case will be decided an exparty. Hg. date. 19-10-2023

G. Raja Reddy, B.Com., L.L.B.,
P. Kumarvel, B.Com., L.L.B.,
Advocates Puttur.

IN THE COURT OF THE ADDL SENIOR CIVIL JUDGE TIRUPATI
O.S.NO. 400 / 2017

కె. దామోదరం ....వాది
Vs
కె. బయ్యారెడ్డి (Died) మరియు ఇతరులు ....ప్రతివాదులు

3వ ప్రతివాదికి సమన్లు

అడ్రస్సు కె. ప్రతిభ తండ్రి లేట్ బయ్యారెడ్డి (3వ ప్రతివాది), డోర్‌నెం.11-212, 2వ ఫ్లోర్, యస్.వి.నగర్, తిరుపతి.

పై కేసులో కోర్టువారు మీ హాజరు నిమిత్తం వాయిదాను 4-10-2023 తేదికి వేసివున్నారు. కావున మీరు స్వయముగా గాని లేక ప్లీడరు ద్వారా గాని పైకోర్టు యందు ఉదయం 10.30గం॥లకు 4-10-2023 తేదిన హాజరు కావలయును. అట్లు మీరు హాజరై మీ ఆక్షేపణను పై దావాలో తెలుపుకొవలెను అట్లు హాజరు కానియెడల పై దావాను మీ పరోక్షములో తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు,
ఎన్. పద్మనాభం, బి.ఎ., బి.ఎల్.,
అడ్వకేట్, తిరుపతి.

మంత్రి కృషితో పుత్తూరు మున్సిపాల్టీ అభివృద్ధి: చైర్మన్



మాట్లాడుతున్న పుత్తూరు మున్సిపల్ చైర్మన్ ఆనంగి హరి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మంత్రి రోజా కృషితో మున్సిపాలిటీ అభివృద్ధి చేపడుతున్నామని పుత్తూరు మున్సిపల్ చైర్మన్ ఆనంగి హరి పేర్కొన్నారు. శుక్రవారం పుత్తూరు మున్సిపల్ సర్వసభ్య సమావేశం స్థానిక వైయస్సార్ భవనంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ హరి మాట్లాడుతూ నగరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరగలేదని గాలి భాను ప్రకాష్ ఆరోపించడం సరికాదని, పుత్తూరు మున్సిపాలిటీలో మూలకోన నుండి ఒక కోటి పది లక్షల రూపాయలతో మంజూరు చేసి పైప్ లైన్ పుత్తూరు ప్రజలకు తాగునీటి వసతి ఏర్పాటు చేశామని, తెలుగు గంగ కాలువ నుండి రూ.130 కోట్లతో మంజూరు అయిన పనులు పూర్తవుతున్నాయని, పుత్తూరు శ్మశాన వాటికలో క్రిమిటోరియా భవనం నిర్మించేందుకు ఒక కోటి 20 లక్షలు రూపాయలు మంజూరు చేసి వాటి పనులు పూర్తి కావస్తున్నాయన్నారు. ఒక కోటి పది లక్షల రూపాయల తో పార్కు నిర్మాణం చేపడుతున్నామని, పాలిటెక్నిక్ కాలేజీ నిర్మాణానికి 6 కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేసి ప్రారంభించామన్నారు. పుత్తూరు మున్సిపాలిటీ భవనం కోసం రెండు కోట్ల 70 లక్షలతో మంజూరు చేసి పనులు జరుగుతున్నాయన్నారు. డిఎస్పి ఆఫీస్ నిర్మాణం ఒక కోటి పది లక్షల రూపాయలతో నిర్మాణం కొనసాగుతోందని, అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభించి పనులు చేపడుతున్నామన్నారు. చింతలగుంట ఆక్రమణలు తొలగించి చిన్న పార్కులు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. గోవిందపాళ్యం గోవిందమ్మ గుడి వెనక స్థలంలో సచివాలయం భవనం, పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేశామని వాటి నిర్మాణానికి నివేదిక పంపి నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. మున్సిపాలిటీ లో కొత్తగా మంజూరైన నిధులను అన్ని వార్డులకు అవసరమైన చోట్ల కేటాయించి డిసెంబర్ లోపు పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఇలాంటి అభివృద్ధి పనులు చేస్తుంటే మహిళా మంత్రి అని చూడకుండా ఇష్టారాజ్యంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం గాలి భాను ప్రకాష్ కి తగదన్నారు. గతంలోఆయన తండ్రి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సమ్మర్ స్టోరేజీ నిర్మాణం చేశారని, అయినా అది తెగిపోయి నిరుపయోగంగా వదిలి వేశారన్నారు. ఈ నిర్మాణం వారి బినామీ పేర్లతో చేపట్టారన్నారు. ఇప్పటికైనా నోటిని అదుపులో పెట్టుకోకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో. మున్సిపల్ వైస్ చైర్మన్లు డీ జయ ప్రకాష్, డి శంకర్, మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎం రెడ్డి, డీలు ఏఈలు, మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రశేఖర్ రెడ్డిని కలిసిన బోధనేతర సంఘం నేతలు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో బోధనేతర సంఘం నేతలు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సలహాదారుడు చంద్రశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పం, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పీకే సుబ్రహ్మణ్యం, ఎన్. సుబ్రహ్మణ్యం, తదితరులు ఆయనను కలిసిన వారిలో వున్నారు.

మహారాజశ్రీ శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
O.S.NO. 113 / 2018

వేల్పూరి రమణమ్మ .....వాది
మరియు
కంజుల వెంకటసుబ్బారెడ్డి మరియు వగైరా .....ప్రతివాదులు

సమన్లు

D5. కంజుల నరసమ్మ D/o లేట్ కె. వెంకటసుబ్బారెడ్డి
D7 కంజుల జ్యోతి D/o లేట్ కె. వెంకటసుబ్బారెడ్డి
బాదూరు వెంకటాపురం గ్రామం, గొల్లపల్లి పోస్ట్, బాదూరు వెంకటాపురం గ్రామం & గొల్లపల్లి పోస్ట్, వయా పల్లం, శ్రీకాళహస్తి మండలం, తిరుపతి జిల్లా.

ఇందుమూలముగా పై కేసు నందలి ఐదు మరియు ఏడవ ప్రతివాదులైన మీకు తెలియజేయడం ఏమనగా పై కేసు నందు మీ హాజరు కోరుతూ O.S.NO. 113 / 2018 వాయిదా 18-10-2023న కలదు. కావున మీరు గానీ, మీతరపున ప్లీడరు గానీ 18-10-2023న ఉదయం 10.30గం॥లకు పై కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవచ్చును. అట్లు హాజరు కాని పక్షములో మీ పరోక్షమున కేసు నిర్ధారించబడును.

ఇట్లు,
సి. వెంకటస్వామి, వాది తరపు న్యాయవాది

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE OF SATHYAVEDU
O.E.P.NO. 34 / 2020 , O.S. No. 147 / 2019

Between : Beemaneni Kesavulu .... Decree Holder
And
Allampati Ravi Reddy .....Judgment Debtor

PUBLIC NOTICE

This is to inform that the sale of the schedule mentioned lands will be sold in public aution by the Hon'ble court of the Junior Civil Judge's Court, Sathyavedu 10.30 AM on 05-10-2023 in the court permises.

Interested bidders may participate in the court aution and bid in the aution sale on that day.

SCHEDULE

Tirupati district - Sri Tirupati Balaji Registration District, Sathyavedu Mandal, Sathyavedu Sub District, Chenneri Village Accounts - as mentioned below:-

S.No.	Survey No.	Extent	Classification
01.	105-1A	0.42	Wet
02.	105-2	0.15	Wet
03.	109-3	0.06	Wet
04.	110-3	0.18	Wet
05.	110-4	0.19	Wet
06.	112-4B	0.41 1/2	Wet
07.	112-5	0.27	Wet
08.	112-6	0.15	Wet
09.	112-7	0.70	Wet
10.	113-3B	0.30	Wet
11.	113-4	0.18	Wet

Total Ac. 3.01.5 cents

Decree Holder Value per Ac is Rs. 8,00,000/- Total Value of Rs. 24,12, 000/-

Advocate for the D.Hr
Signed/-
M. KRISHNA RAO, B.A., B.L.,
Advocate, Sathyavedu.